మురిసిన మువ్వన్నెల పతాక

మువ్వన్నెల పతాకం మురిసింది. వాడవాడలా రెపరెపలాడింది. స్వాతంత్య్ర స్ఫూర్తిని నింపింది. సమరయోధుల త్యాగాలను గుర్తు చేసింది. వారి పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని దేశాన్ని ప్రగతి పథాన నిలిపేందుకు కృషి చేస్తామని వక్తలు అన్నారు. 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని మంగళవారం చిన్నా పెద్దా అంతా కలిసి పండుగలా నిర్వహించారు.

- వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు
- స్వాతంత్య్ర సమరయోధులకు ఘన నివాళి


కోరమాండల్ వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న సంస్థ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానసుందరం


కోరమాండల్ నుంచి యారాడ పార్కు వరకు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న ఆదారి ఆనంద్‌కుమార్


మల్కాపురం వద్ద 100 అడుగుల భారీ జెండా ప్రదర్శన


జనతాకాలనీలో యువత ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండా ఊరేగింపు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు కోరమాండల్ వద్ద సుమారు 250 అడుగుల జాతీయ జెండాతో నిర్వహించిన ప్రదర్శనను వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆదారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. భారత్‌మాతాకీ జై..వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో ఆదారి హరీష్,కొల్లి సూకరెడ్డి తదితరులతో పాటు సుమారు 500 మంది యువత పాల్గొన్నారు.

- 61వ వార్డు మల్కాపురం నగరాలవీధి వద్ద ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు భోగవల్లి నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ,పిలక రాము,పూండి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- 59వ వార్డు నక్కవానిపాలెం జీవీఎంసీ పాఠశాల వద్ద వార్డు కార్పొరేటర్ పుర్రె సురేష్ పూర్ణశ్రీయాదవ్ జాతీయ జెండా ఎగురవేశారు.
- 60వ వార్డు గుల్లలపాలెంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ పాల్గొని జెండా ఎగురవేశారు.
- 61వ వార్డు మల్కాపురం జీవీఎంసీ పాఠశాల వద్ద, జనతాకాలనీ వద్ద జరిగిన కార్యక్రమాల్లో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ పాల్గొని జెండా ఎగురవేశారు.
- పారిశ్రామిక ప్రాంతంలో యువత భారీ జాతీయ జెండాలతో ర్యాలీలు చేపట్టారు. బిల్డర్ శ్రీను ఆధ్వర్యంలో 250 అడుగుల జాతీయ జెండాతో కోరమాండల్ నుంచి యారాడ పార్కు వరకు ర్యాలీ చేపట్టారు.
- 61వ వార్డు జనతాకాలనీ వద్ద స్థానిక యువత 150 అడుగుల జాతీయ జెండాతో జనతాకాలనీ నుంచి మల్కాపురం వరకు ఊరేగింపు నిర్వహించారు.
- వెంకన్నపాలెం వద్ద కొంత మంది యువకులు 199 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు ఉంచారు. 58వ వార్డు ప్రాంతానికి చెందిన శ్రీదేవి చారిటబుల్ ట్రస్టు అధినేత కోరాడ శ్రీను చిన్నారులకు జాతీయ జెండాలు,స్వీట్లు పంపిణీ చేశారు.

పరిశ్రమల్లో

- హెచ్‌పీసీఎల్ మైదానంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వి.రతన్‌రాజ్ జాతీయ జెండాను ఎగురవేసి, వందనం చేశారు.ఈ సందర్భంగా సంస్థ సీఐఎస్ఎఫ్ సిబ్బంది చేసిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.
- కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ పరిపాలన భవనం వద్ద సంస్థ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానసుందరం పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేశారు.అనంతరం ఉద్యోగుల పిల్లలు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు.

కంచరపాలెం: స్థానిక కంచరపాలెం పోర్టు యూనియన్ కార్యాలయంలో నేషనల్ పోర్టు ట్రస్టు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు జెండా ఎగురవేశారు. కార్యదర్శి గురుప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు, పీవీ సత్యనారాయణ, రమణ, అప్పారావు, అప్పలనాయుడు, కృష్ణకుమారి పాల్గొన్నారు.

- జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం, కె.కాలనీ, ప్రాథమిక, ఆర్పీపేట ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాను కార్పొరేటర్ రాజశేఖర్ ఎగురవేశారు. హెచ్ఎం ఆర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- జీవీఎంసీ 57వ వార్డు ఆశవానిపాలెం ప్రాథమిక పాఠశాలలో, తుమ్మడపాలెం ఆటో సంఘం, సిద్ధార్థనగర్, సుభాష్‌నగర్ సచివాలయాల్లో వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

సింధియా: మల్కాపురంలోని నౌసేనాబాగ్ కేంద్రియ విద్యాలయ–1లో ప్రిన్సిపాల్ ఎస్.కె.దాస్, ప్రిన్సిపాల్ ఇన్‌చార్జి జి. ఉమాదేవి, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

- జీవీఎంసీ 40వ వార్డు (గాంధీగ్రామం పాఠశాలలో, ఏకేసీకాలనీలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకేసీకాలనీలో సీఐ జి.దేముడుబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్పొరేటర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్య్ర స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.
- సింధియా న్యూకాలనీలోని శ్రీ గౌరీ పరమేశ్వర ఆలయం వద్ద షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ, ఇందిరా ప్రియ దర్శిని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు పీకేవీ రమణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. పీలా శ్రీరామమూర్తి, యూనియన్ అధ్యక్షుడు బోసు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ డీవీ రమణ, ఇందిరాప్రియదర్శిని సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.అప్పలకొండ, ప్రధానకార్యదర్శి ఎన్.వెంకటరావు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగుర వేసి అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాదుల సురేష్, సూరాడ పెంటారావు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్, ఎస్సార్‌కాలనీ, త్రినాథపురం, టీడీపీకాలనీ తదితర ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గోపాలపట్నం: విశాఖ విమానాశ్రయంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ రాజారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఎయిర్‌పోర్టు సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండర్ కీర్తి కిరీటి ఆధ్వర్యంలో సీఐఎస్ఎఫ్ కంమాండర్స్ గౌరవ వందనం సమర్పించారు. ప్రతిభ కనబరిచిన సీఐఎస్ఎఫ్ సిబ్బందికి ప్రతిభా పురస్కారాలు అందించారు.

- ఎన్ఎస్‌టీఎల్‌లో డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్ మువ్వన్నెల జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ డీఆర్‌డీవో మార్గ దర్శకాల ప్రకారం నీటి అడుగున స్వయం ప్రతిపత్తి సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. కొత్త ఆవిష్కరణలతో యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
- జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెం వుడాలేఅవుట్‌లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కేంద్ర కార్యాలయంలో చైర్మన్ కోలా గురువులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సీఈవో డీవీఎస్ వర్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.
- మాదవధారలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఉప రవాణా కమిషనర్ రాజారత్నం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆర్టీవో ఆర్‌సీహెచ్ శ్రీనివాస్, ఎంవీఐలు, ఏఎంవీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ కృష్ణ, సింహాచలం దేవస్థానం పాలక మండలి సభ్యురాలు శ్రీదేవి వర్మ పాల్గొన్నారు.
- 90వ వార్డు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వార్డు అధ్యక్షుడు చుక్క ప్రసాదరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యల్లపు వెంకటేశ్వరరావు, దొడ్డి సతీష్ పాల్గొన్నారు.
- గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గొరోజు సురేష్, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, పార్టీ నాయకుడు గుణశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్తేర్ హెప్సిబా జాతీయ జెండాను ఎగురవేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.
- గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో సీఐ ఈదుల నర్సింగరావు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు అప్పలనాయుడు, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.
- గోపాలపట్నం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబు జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కొర్ర జయ, కార్పొరేటర్ బొమ్మిడి రమణ, డీటీ జిలాని, ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.
- జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్‌లోని నేవల్ డాక్‌యార్డు ఉద్యోగుల కేబీటీ అసోసియేషన్ కార్యాలయంలో అసోషియేషన్ గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు జాతీయ జెండా ఎగుర వేశారు. బత్తుల చిరంజీవి, భాస్కరరావు పాల్గొన్నారు.
- కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ మళ్ల అప్పారావు, గోపాలపట్నం రైతు బజారులో ఈవో నారాయణరావు జాతీయ జెండా ఎగుర వేశారు.
- మర్రిపాలెం వుడాలేఅవుట్‌లో వుడాలేఅవుట్ అసోసియేషన్ అధ్యక్షుడు మందలపు వాసుదేవరాయులు జెండా ఎగుర వేశారు.
- 89వ వార్డు కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైఎస్సార్ సీపీ నాయకులు అయితంశెట్టి రేణుకా గోపాల కృష్ణ, ఆళ్ల పైడిరాజు జెండా ఎగుర వేశారు.
- బీజేపీ కార్యలయంలో ఆ పార్టీ పశ్చిమ కన్వీనర్ దాడి పురుషోత్తమ రమేష్ జాతీయ జెండాను ఎగుర వేశారు.
- గోపాలపట్నం 30 పడకల ఆస్పత్రిలో సూపరింటెండెంట్ శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగుర వేశారు.


హెచ్‌పీసీఎల్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఈడీ రతన్‌రాజ్


ఆకట్టుకున్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది విన్యాసాలు


సెల్యూట్ చేస్తున్న ఎయిర్ పోర్టు డైరెక్టర్ రాజారెడ్డి


పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గణబాబు


డీసీసీబీ కేంద్ర కార్యాలయంలో జెండాకు వందన సమర్పణ చేస్తున్న చైర్మన్ కోలా గురువులు


ఎన్ఎస్‌టీఎల్‌లో వందన సమర్పణకు వెళ్తున్న డైరెక్టర్ అబ్రహం


రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న డీటీసీ రాజారత్నం


పార్టీ కార్యాలయం వద్ద జెండా పండగలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్


నక్కవానిపాలెం జీవీఎంసీ పాఠశాల వద్ద జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్‌యాదవ్


గోపాలపట్నం 30 పడకల ఆస్పత్రిలో..


కేంద్రీయ విద్యాలయంలో నృత్యప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు


జాతీయ జెండాకు గౌరవవందనం చేస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు, సీఐ దేముడుబాబు


62వ వార్డులో మహనీయుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు, చిన్నారులు


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు భాస్కరరావు


మల్కాపురం వద్ద జరిగిన కార్యక్రమంలో బద్రీనాథ్, కార్పొరేటర్ సుధ,భోగవల్లి నాగభూషణం

క్లుప్తంగా

వలంటీర్‌ను పరామర్శించిన ఆదారి


బాధితుడిని పరామర్శిస్తున్న ఆనంద్‌కుమార్

మల్కాపురం: ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడి ఆస్పత్రి పాలైన వలంటీర్ భరద్వాజ్‌ను మంగళవారం వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆదారి ఆనంద్‌కుమార్ పరామర్శించారు. 60వ వార్డు ఇందిరాకాలనీ–2 సచివాలయం పరిధిలో వలంటీర్‌గా పని చేస్తున్న వాలంటరీ భరద్వాజ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆదారి ఆనంద్‌కుమార్ పరామర్శి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఏ సాయం కావాలన్నా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆయన వెంట ట్రేడ్ యూనియన్ నాయకుడు పుర్రె సురేష్‌యాదవ్, 60వ వార్డునాయకులు జి.ఎల్.వి.నరేష్,ఆదారి హరీష్,మద్దాల శ్రీను,పెద్దాడ ప్రసాదరావు,సంపత్‌కుమార్ ఉన్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

కంచరపాలెం: ఊర్వశి జంక్షన్ కూడలి రవీంద్రనగర్‌లో గల సుబ్రహ్మణ్యస్వామి ఏకాంత ఆలయంలో అధిక శ్రావణ మాస శుద్ధ చతుర్దశి మంగళవారాన్ని పురస్కరించుకుని శరవణ ట్రస్ట్ చైర్మన్, ఆలయ ధర్మకర్త దేవాల రాజు ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామికి స్కంధ పూజలు నిర్వహించారు. అష్టోత్తర శత కలశాభిషేకం, సహస్ర నామం, విభూతి, పుష్పాలతో అర్చన చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

స్వాతంత్య్రోద్యమ స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ

కూర్మన్నపాలెం: స్వాతంత్య్రోద్యమ స్ఫూర్తితో ఉక్కు ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ఏకతాటిపై నిలిచి ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలి వద్ద చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 915వ రోజుకు చేరుకున్నాయి. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దీక్ష శిబిరం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ రక్షణ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రజా సంపదైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకునేందుకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకన్న కల్యాణం


తలంబ్రాలు ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: వెంకటాద్రిపై మంగళవారం వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. చాతుర్మాస పూజల్లో భాగంగా శ్రీదేవి,భూదేవిసమేతంగా వెంకన్న ఉత్సవమూర్తులను వేదికపై అధిష్టింపజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామానుజమ్ ఆధ్వర్యంలో విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు స్వామివారి ప్రసాదం అందజేశారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు


మాట్లాడుతున్న సీఐ బాబు

మల్కాపురం: శాంతిభద్రతల విషయంలో విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మల్కాపురం సీఐ జి.డి.బాబు స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో ప్రతీరోజు సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నామని, విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా, మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించినా అటువంటి వారి పట్ల కఠినంగా ఉంటున్నామన్నారు. స్టేషన్ పరిధిలో ఎవరైనా అవినీతికి పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. శాంతిభద్రతల సమస్య ఉన్నా, గంజాయి, మద్యం సేవించి ఇబ్బంది పెట్టినా సమాచారం ఇవ్వాలని సూచించారు.

భరతమాత విగ్రహావిష్కరణ


నరవ జిల్లా పరిషత్ పాఠశాలలో భరత మాత విగ్రహాన్ని ఆవిష్కరించిన హెచ్ఎం, పూర్వ విద్యార్థులు

గోపాలపట్నం: జీవీఎంసీ 88వ వార్డు నరవ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన భరతమాత విగ్రహాన్ని ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరిదేవి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్య్రం దినోత్సవం సందర్భంగా భరత మాత విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. 1994–95 పూర్వ విద్యార్థులు సుమారు రూ.లక్ష ఖర్చు చేసి విగ్రహం ఏర్పాటు చేశారు.

సింహపురి హౌసింగ్‌కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు పరిధి సింహపురి హౌసింగ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షుడిగా పీతల విష్ణుమూర్తి, అధ్యక్షుడిగా డి.కామేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కె.అయ్యన్నరావు, సెక్రటరీగా జె.మురళిబాబు, సంయుక్త కార్యదర్శిగా ఆర్.శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా ఎస్.పి.ఆర్.పట్నాయక్ ఎన్నికయ్యారు. అలాగే చీఫ్ అడ్వైజర్‌గా ఎస్.రామారావు, సభ్యులుగా కె.అప్పలనాయుడు, కె.శోభారెడ్డి, టి.చంద్రభూషణ్, జి.జె.శేఖర్, సీహెచ్.కిషోర్, కె.సుబ్రహ్మణ్యం, బి.అప్పలరాజులను ఎన్నుకున్నారు.

కల్యాణం.. కమనీయం


తలంబ్రాలు ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్య కల్యాణం ఘనంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. అర్చకులు కె.కె.రంఘనాథ్ తదితరులు విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.


కనులపండువగా దేవమాత మోక్షారోపణ ఉత్సవాలు


దేవమాత


సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తున్న భక్తులు

కంచరపాలెం: జీవీఎంసీ 41వ వార్డు పరిధి జ్ఞానాపురంలో మంగళవారం దేవమాత మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాన్ని తిలకించడానికి అనేక మంది భక్తులు సెయింట్ పీటర్స్ ప్రాంగణంలో పునీత పేతురు ప్రధాన దేవాలయానికి చేరుకున్నారు. పారిస్ పాస్టిల్ కౌన్సిల్ (పీపీసీ) ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో స్థానిక అసోసియేషన్లు ప్రదర్శించిన వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. దేవమాత మహోత్సవాన్ని పురస్కరించుకుని రెవరెండ్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్ నేతృత్వంలో విశాఖ అగ్ర పీఠాధిపతులు రెవరెండ్ ఫాదర్ డాక్టర్ మల్లారపు ప్రకాశ్ ప్రత్యేక ప్రార్థనలకు ప్రాధాన్యం ఇచ్చారు. ముందుగా పతాకావిష్కరణ, దివ్యపూజా బలి నిర్వహించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాయంత్రం జరిగిన పండగలో పలువురు ఫాదర్లు సందేశం అందించారు. విచారణ సహాయ గురువులు, పీపీసీ సభ్యులు అమర్‌దీపు, ఆదిరెడ్డి చార్లీ పనులు పర్యవేక్షించారు.

ఉత్తమ సేవలకు పురస్కారం


మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ నర్సింగరాజు


మేయర్, కమిషనర్ల నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న శ్రీనివాసరావు

గోపాలపట్నం: గోపాలపట్నం క్రైం ఎస్ఐ సూర నర్సింగరాజుకు ఉత్తమ సేవలకు గాను పురస్కారం దక్కింది. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని, కలెక్టర్ మల్లికార్జున, సీపీ త్రివిక్రమ్ వర్మ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

- జీవీఎంసీ 92వ వార్డు శానిటరీ అవుట్ సోర్సింగ్ సూపర్‌వైజర్ దమ్ము శ్రీనివాసరావుకు ప్రశంసాపత్రం లభించింది. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సాయి కాంత్ వర్మ చేతుల మీదుగా ఆయన పత్రాన్ని అందుకున్నారు.